**India Foundation for the Arts (IFA) invites applications for**
***అన్వేషణలు / Explorations***
**Under its Arts Practice programme**

ప్రోపోసల్ అంద వలసిన గడువు తేదీ : 19, ఏప్రిల్ 2024

కళాకారులు తమ కళా సాధన ను కొత్త దిశలలో తీసుకు పోయే ప్రయత్నాలకు సహకారం అందించటం ఈ కార్యక్రమ లక్ష్యం. పాత విధి విధానాలను ప్రశ్నించటం, రూపం, మాధ్యమం, రంగస్థలం తో, ప్రేక్షకులతో కొత్త పద్ధతులలో పని చేసే ప్రయోగాత్మక మైన ఆచరణకు సహకరించటం మా లక్ష్యం.

పాత బస్తీ స్మృతులను ఒక దృశ్య రూపకం గా చిత్రీకరించే సినీ దర్శకుడు

తన బృందం తో కలిసి జాన పద కాల్పనిక రూపాలను పునర్నిర్మించే దిశగా ప్రయత్నిస్తూ జాన పద నృత్యం రూపొందించాలనుకునే ఒక కోరియోగ్రాఫర్

తన కుటుంబ సభ్యులలో ఒకరు సేకరించిన వస్తువులను అంతర్జాలం లో ఉండే భద్ర పరచేలా ఒక మ్యూజియం తయారు చేయాలనుకునే సమ కాలీన కళా కారుడు

గ్రామీణ మహిళల ఇంటి బయట గడిపే సమయం లో ఎదుర్కునే అనుభవాలను కళాత్మకం గా క్రోడీకరించాలను కునే ఒక సోషల్ డిసైనర్

కళా సాధనలో ఒక్కొక్క సారి కొత్త ఆలోచనలు వస్తాయి. ఉత్సాహ భరితమైన కొత్త మార్గాలు అగుపిస్తాయి. అయితే మనం అప్పుడు ఉన్న పరిస్థితులలో వాటి గురించి మనకు పూర్తి అవగాహన ఉండక పోవచ్చు . గమ్యం గురించి మార్గం గురించి కూడా అనిశ్చిత ఉండొచ్చు. ఆ అవకాశాలను వదిలిపెట్టకుండా ప్రయత్నం చేయాలంటే కొద్ది పాటి సహాయం సమర్ధన ఉంటే ఒక అడుగు ముందుకు వేసి చూద్దాము, తెలుసుకుందాము అనిపించొచ్చు.

అటువంటి ఆలోచనలను ఆర్ట్స్ ప్రాక్టీస్ లో, అన్వేషణ (ఎక్స్ప్లొరేషన్స్) విభాగంలో , ప్రతిపాదనలుగ పంపించ వచ్చును. నేపథ్య పరిశోధన, స్క్రిప్ట్ రైటింగ్, లొకేషన్ స్కౌటింగ్, రిహార్సల్స్, జామింగ్ , యానిమేషన్ ఇలాంటి వేటికైనా ప్రతిపాదనలు పంపించొచ్చు.

ఇతర భాషలలొ ఈ ప్రకటనను చదవటానికి ఇక్కడ నొక్కండి.

**వ్యవధి : 12 నెలలు**
**బడ్జెట్: గరిష్టంగా రూ .100,000 వరకు.**

**గడువు తేదీ : 1 9 ఏప్రిల్ 2024**

## ప్రతిపాదనలను ఎవరు పంపవచ్చును ?

Arts Practice లో క్రింది రంగాలలో ఒకటి లేదా అంతకు మించి ఎక్కువ రంగాలలో పని చేసే వారు ఎవరైనా ప్రతిపాదనలు పంపవచ్చు. :

- సంగీతం, ధ్వని, వచనం, నృత్యం, ఉద్యమం, థియేటర్, తోలుబొమ్మ, కథ చెప్పడం, మేజిక్, సర్కస్ మరియు

- ఇతర ప్రదర్శన కళలలో పనిచేసే కళాకారులు ఫిల్మ్ (డాక్యుమెంటరీ మరియు ఫిక్షన్), యానిమేషన్, ఫోటోగ్రఫీ, ఇన్‌స్టాలేషన్, న్యూ మీడియా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, ఇంటరాక్టివ్ ఆర్ట్స్, గేమింగ్, పెయింటింగ్, శిల్పం, ప్రింట్‌మేకింగ్, కామిక్ బుక్, గ్రాఫిక్ కథనం, ఆర్టిస్ట్ బుక్ మరియు ఇతర దృశ్యాలతో సహా అన్ని రూపాల్లో పనిచేసే విజువల్ ఆర్టిస్టులు
- క్యూరేటర్లు, ముఖ్యంగా గ్యాలరీలలో పని చేసే క్యూరేటర్లు , కవులు, నవలా రచయితలు, సాహిత్య కళలతో పనిచేసే నాటక రచయితలు
- ప్రాక్టీషనర్లు, ఇంటర్ డిసిప్లినరీ పనులు చేసేవారు .

అర్హత
మీరు భారతీయ జాతీయులైతే ప్రాజెక్ట్ ప్రతిపాదనలను పంపడానికి అర్హులు. ఏ ప్రోపోసల్ లో మీ భాగస్వాములు కూడా భారతీయ పౌరులు అయి ఉండాలి.

**ఎలా పంపాలి:**
ఇంగ్లీష్ లోనే కాకుండా భారతీయ భాషలలో ప్రతిపాదనలు మేము ఆహ్వానిస్తున్నాము.
*క్రింది వివరాలతో ప్రతిపాదనలు పంపించాలి*

1. మీ ప్రస్తుత కళా సాధన గురించిన వివరాలు
2. మీరు చేయాలనుకుంటున్న అన్వేషణ వివరాలు, నేపథ్యాలు
3. కాల పట్టిక
4. బడ్జెట్ వివరాలు
5. మీరు ఇంతకు ముందు చేసిన పనుల ఉదాహరణలు గా చూపటానికి
6. మీ CV, ఫోన్ నంబర్, email
7. ఏప్రిల్ 12 2024 వరకు మీకు ఎటువంటి సందేహాలు ఉన్నా సరే IFA ప్రతినిధులతో సంప్రదించ వచ్చు.
8. తుది ప్రతిపాదనలు అన్ని వివరాలతో ఒకే ఇమెయిల్ లో 25 MB కి మించ కుండా John Xaviers, Programme Officer, Arts Practice, john@indiaifa.org కి 19 ఏప్రిల్ 2024 తేదీ లోగా పంపించాలి. సబ్జెక్టు లైన్ లో: Project Proposal for Explorations (Arts Practice) అని ఉండాలి.

సందేహాలు, సంప్రదింపులకు john@indiaifa.org కు రాయవచ్చును.

**ఎంపిక పద్ధతి:**
షార్ట్ లిస్ట్ చేయ బడిన ప్రతి పాదనలను IFA కి చెందని నిపుణుల కమిటీ ముందు ఉంచుతాము. అభ్యర్థులు తమ ప్రతిపాదనలను ఈ కమిటీ ముందు చూపించ వలసి ఉంటుంది. తుది నిర్ణయం జులై 2024 లో ప్రకటించ బడుతుంది.

ఎంపికైన అన్నీ ప్రతిపాదనలను IFA నేరుగా అమలు చేస్తుంది.

పిల్లలతో సహా ప్రతి ఒక్కరి పట్ల భద్రతా పూర్వకం గానూ గౌరవ పూర్వకం గాను ఉండే వాతావరణం కల్పించ టానికి IFA కట్టు బడి ఉంటుంది. ప్రతిపాదనలు పంపించే వారు అందరూ దీనికి కట్టుబడి ఉండాలి.